## ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్ష – 2021 మాదిరి ప్రశ్న పత్రం

### ద్వితీయ భాష – తెలుగు(09T)

(పార్ట్ ఏ & బి)

**సమయం : 3 గం.15 ని.లు** **మార్కులు : 80**

**సూచనలు:**

i. సమాధానములు రాయడం ప్రారంభించడానికి ముందు ప్రశ్నాపత్రములు క్షుణ్ణముగా చదివి అవగాహన చేసుకోండి.

ii. పార్ట్- ఏ లో ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు విడిగా జవాబు పత్రంలో రాయండి.

iii. పార్ట్ – బి లో ఇచ్చిన అన్ని ప్రశ్నల సమాధానాలను ప్రశ్నాపత్రములోనే రాసి పార్ట్ – ఏ జవాబు పత్రముతో జతచేయవలెను.

### పార్ట్ – ఏ

**సూచనలు** :

1. మొదటి 15 నిమిషాలు ప్రశ్నాపత్రం చదవండి మిగతా రెండున్నర గంటల సమయంలో లో జవాబులు రాయండి.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలను సమాధాన పత్రం లోనే రాయాలి

**I అ) కింది పేరును చదవండి ఖాళీలను పూరించండి.** **5×1=5**

ఆనాటి నిజాం ప్రభుత్వం అరిగె రామస్వామి ని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సభ్యునిగా నియమించింది. ఆ రోజులలో ఈ పదవికి నామినేట్ అయిన ప్రథమ హరిజన అభ్యర్థి ఇతడే. రామస్వామి మున్సిపల్ కౌన్సిలర్ గా నగర పౌర పరిపాలన కార్యక్రమాలను అత్యంత శ్రద్ధతో నిర్వహించాడు.

రామస్వామి గ్రంథాలయోద్యమంలో పాల్గొని గ్రామాలలో గ్రంథాలయాలు నెలకొల్పడం లోనూ వాటి ఆధ్వర్యంలో నిరక్షరాస్యత నిర్మూలన లోను ఎంతో కృషి చేశాడు. ఆంధ్ర మహాసభ స్థాపన కాలం నుండి దానిలో సభ్యుడిగా ఉండి, చీలికలు వచ్చినప్పుడు జాతీయ ( కాంగ్రెస్ ) ఆంధ్ర మహాసభ లోనే కొనసాగాడు.

1. చీలికలు తర్వాత రామస్వామి _____________ లో కొనసాగాడు.

2. రామస్వామి అత్యంత శ్రద్ధతో నిర్వహించిన కార్యక్రమాలు ___________

3. రామస్వామి __________ గా నియమించబడ్డాడు.

4. _____________ నిర్మూలనకై రామస్వామి కృషి చేశాడు.

5. రామస్వామి ____________ ఉద్యమంలో పాల్గొన్నాడు.

**(ఆ) కింది సంభాషణ చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. 5×2=10**

ల్యాండ్ ఫోన్ రింగ్ కావడంతో రాధిక చేస్తున్న పని మధ్యలో ఆపి పరుగున వచ్చి ఫోన్ ఎత్తింది

"హలో"

"నేను సుమతిని. అవతల మాట్లాడేది రాధికేనా?"

"అవును చెప్పక్కా. ఏంటి సంగతి?"

"కొంచెం అర్జెంట్ పని పడిందే నీతో. ఇద్దరం కలిసి చాలా రోజులైంది. సాయంత్రం ఏడింటికి చార్మినార్ దగ్గర కలవడం కుదురుతుందా?"

"ఉండు ఇప్పుడే చెబుతాను." అంటూ కాసేపు ఆలోచించింది రాధిక. అంత ముఖ్యమైనవి ఏం లేవు. "కుదురుతుందక్కా" అంది.

"తప్పకుండా వస్తావుగా. చాలా ఇంపార్టెంట్ విషయం."

"వస్తాను అక్క." ఫోన్ పెట్టేసింది.

6. ఈ సంభాషణలో ఎంత మంది మాట్లాడారు?

7. సంభాషణ ఎవరెవరి మధ్య జరిగింది?

8. వాళ్ళు ఎక్కడ కలవాలి అనుకున్నారు?

9. ఫోన్ చేసింది ఎవరు?

10. అక్క పేరు ఏమిటి?

**(ఇ) కిందివాటిలో ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించండి. 1×5=5**

11. బ్రతుకవచ్చు గాక. _____________ మానధనులు
12. ధనము కూడబెట్టి. _____________ వినుర వేమ

**II. (అ) కింది ప్రశ్నలలో ఏవైనా నా రెండు ప్రశ్నలకు ఐదు వాక్యాలలో సమాధానాలు రాయండి. 2×4=8**

13. పోతన గురించి రాయండి
14. నీవు ఎలా ఉండాలని నీ తల్లిదండ్రులు కోరుకుంటున్నారు?
15. తెలంగాణ లో ఎటువంటి నాయకులు ఉండాలని కోరుకుంటున్నావు.
16. తేనెటీగ గురించి రాయండి.

**(ఆ) కింది ప్రశ్నలలో ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు ఐదు వాక్యాలలో రాయండి. 2×4=8**

17. ప్రజారోగ్యం కోసం పశువధ పై మునిసిపాలిటీలు ఎందుకు కఠినంగా చర్యలు తీసుకుంటాయి?
18. కలాం పాఠశాల ఎలా ఉండేది.
19. ఓసెఫ్ కన్నన్ ను తన బిడ్డగా ఎందుకు అన్నాడు.
20. కలాం మూడోతరగతి చదివేటప్పుడు ఏం జరిగిందని తెలిపారు.

**(ఇ) కింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యాలలో సమాధానాలు రాయండి. 1×8=8**

21. వర్షాకాలంలో గుడి లో వచ్చే మార్పులు రాయండి
22. మంచి కవిత్వం మనుషులను నీతిమంతులు గా చేస్తుంది ఎలా
23. అతిధి మర్యాద గురించి రాయండి

**(ఈ) కింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యాలలో సమాధానాలు రాయండి.**

**1×8=8**

24. సమాజంలోని సమస్యలను పరిష్కరించడంలో పెద్ద మనుషులు ఎలా ఆలోచిస్తారు

25. కళాకారులకు మత భేదాలు ఉండవు అని బిస్మిల్లాఖాన్ ఎలా నిరూపించాడు

26. రామేశ్వరం గురించి కలాం చెప్పినట్లు మీరు ఉన్న నా ప్రాంతం గురించి వివరించండి

III. **(అ) కింది వాటిలో ఏదైనా ఒకదానికి సమాధానం రాయండి.** **1x 8=8**

27. పరోపకారం ఉత్తమ లక్షణం దీనిపై ఒక కథ రాయండి.

28. చెట్ల పెంపకం పై ప్రజలకు అవగాహన కలిగే విధంగా ఒక పోస్టర్ తయారు చేయండి

29. మతసామరస్యానికి చేపట్టవలసిన చర్యలపై ఇద్దరు మిత్రుల మధ్య సంభాషణలు రాయండి

# ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్ష – 2021 మాదిరి ప్రశ్న పత్రం

## ద్వితీయ భాష – తెలుగు(09T)

## (పార్ట్ ఏ & బి)

సమయం : 3 గం.15 ని.లు                                    మార్కులు : 80

**Part పార్ట్ - బి**

**సమయం : 30 ని.లు.**                                    **మార్కులు : 20**

**సూచనలు:**

1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు నిర్దేశించిన స్థలంలోనే రాయాలి.
2. పూర్తి చేసిన పార్ట్ -బి ప్రశ్నపత్రాన్ని పార్ట్ ఏ సమాధాన పత్రం తో జతపరచండి.

**I. పదజాలం** **(10 మార్కులు)**

**(అ) కింది పదాలను సొంత వాక్యాలలో ఉపయోగించండి.** **2×1=2**

1. ముచ్చట పడు : ______________________
2. సత్కారం : ______________________

**(ఆ) కింది ప్రశ్నలకు సరైన సమాధానాన్ని గుర్తించి A/B/C/D సంకేతాన్ని బ్రాకెట్ లో రాయండి.** **8×1=8**

3. రవి పరీక్షలో కాపీ చేస్తున్నాడని టీచర్ పసిగట్టి లేపింది. (గీత గీసిన పదానికి అర్థం). ( )

A. పని చేసి.     B. గమనించి     C. ఊరుకుని     D. గట్టిగా

4. రామయ్య ఎంతో నిజాయితీతో డబ్బు <u>గడించాడు</u> ( )

(గీత గీసిన పదానికి అర్థం)

A. దొంగిలించాడు B. మోసగించారు C. పారవేశాడు D. సంపాదించాడు

5. <u>మేలిమి</u> బంగారంతో చేసిన నగలు ఉత్తమం అయినవి. (గీత గీసిన పదానికి సమానార్థక పదం) ( )

A. మంచి B. తెలుపు C. నలుపు D. మలుపు

6. <u>సతతం</u> ఆనందంగా ఉండాలంటే <u>నిరంతరం</u> మంచి ఆలోచనలు చేయాలి.

(గీత గీసిన పదాలకు పర్యాయపదం) ( )

A. నీరసం B. సంతోషం C. నిద్రలో D. ఎల్లప్పుడు

7. ధర్మం - పదానికి నానార్థాలు. ( )

A. పుణ్యం, పాపం B. అన్యాయం- పాపం

C. ధర్మం, పాపం D. పుణ్యం, న్యాయం

8. ప్రత్యక్షం - దీనికి వ్యుత్పత్తి అర్థం. ( )

A. ప్రతి ఒక్క అక్షరం B. ప్రత్యేకమైన అక్షం

C. కంటికి ఎదురుగా ఉన్నది D. కంటికి వెనుక ఉన్నది

9. కత - దీనికి ప్రకృతి రూపం. ( )

A. వెత B. గతం C. కథ D. వ్యధ

10. విద్య - దీనికి వికృతి రూపం. ( )

A. గద్యం B. గద్దె C. విద్దె D. సద్ది

**II. వ్యాకరణాంశాలు** **(10 మార్కులు)**

**(ఆ) సరైన సమాధానాన్ని A/B/C/D గుర్తుతో బ్రాకెట్ లో రాయండి.**

11. నేను వాణి కలిసి నాట్యం చేసాము. ( )

(దీనిలోని సర్వనామం)

A. నేను B. వాణి C. కలిసి D. చేశాము

12. రోడ్డుపై మనుషులు ________. ( )

(ఖాళీలో రావాల్సిన సరైన క్రియ పదం)

A. పోతున్నారు B. పోతున్నాయి C. నడుస్తుంది D. పరిగెడుతున్నాము

13. పెద్దవారి ______ గౌరవం గా మాట్లాడాలి. (ఖాళీలో రావాల్సిన విభక్తి ప్రత్యయము) ( )

A. తో B. కి C. ని D. కోసం

14. పెద్దల దగ్గర మంచిచెడులు తెలుసుకొని నడుచుకోవాలి. ( )

(వీటిలోని అసమాపక క్రియ పదం)

A. పెద్దల B. దగ్గర C. తెలుసుకొని D. నడుచుకోవాలి

15. కిందివాటిలో సంశ్లిష్ట వాక్యం. ( )

A. సీత, గీత పాఠశాలకు నడిచి వెళ్లారు.

B. లెక్కలు మరియు సాంఘిక పుస్తకాలు కొన్నాను.

C. రెండు కు రెండు కలిపితే 4 వస్తుంది.

D. ఏ విషయమైనా బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.

16. సింహం ఏనుగును వేటాడుతున్నది. (ఈ వాక్యం ఏ కాలంలో ఉంది?) ( )

A. భూతకాలం B. భవిష్యత్ కాలం C. వర్తమాన కాలం D. వానాకాలం

17. పావురాలు వేటగాడి వలలో చిక్కుకుపోయాయి. (ఈ వాక్యం ఏ కాలంలో ఉంది?) ( )

A. భూతకాలం B. భవిష్యత్ కాలం

C. వర్తమాన కాలం D. ఎండాకాలం

18. మీ ఇంట్లో వచ్చే దినపత్రిక <u>పేరేమిటి?</u> (గీత గీసిన పదాన్ని విడదీస్తే ( )

A. పేరు + ఏమిటి B. పేరా + ఏమిటి

C. వేరే + ఏమిటి D. పే + రేమిటి

19. కూరగాయలు - అంటే. ( )

A. కూర కోసం గాయాలు B. కూర మరియు కాయలు

C. కూర వల్ల కాయలు D. కాయ కోసం కూర

20. అమ్మ పాపను <u>రెండు చేతుల</u>తో ఎత్తుకుంది. (గీత గీసిన పదం ఏ సమాసం ( )

A. ద్వంద్వ సమాసం B. ద్విగు సమాసం

C. చేతుల సమాసం D. సంఖ్యా సమాసం